# Visit of Foreign Minister of Spain to India

June 15, 2022

## స్పెయిన్ విదేశాంగ మంత్రి భారత పర్యటన

జూన్ 15, 2022

1. స్పెయిన్ విదేశీ వ్యవహారాలు, యూరోపియన్ యూనియన్ వ్యవహారాలు మరియు సహకార శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ జోస్ మాన్యుయెల్ అల్బరేస్, 2022 జూన్ 15న భారత్‌లో అధికారిక పర్యటన జరిపారు.

2. విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, సందర్శక స్పానిష్ విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు, ఇందులో వారు ద్వైపాక్షిక సంబంధాల యొక్క మొత్తం అంశాలన్నింటినీ సమీక్షించారు. భాగస్వామ్యానికి కొత్త అంశాలను మరింత విస్తృతిని జోడించడానికి ఇరువురు మంత్రులు తమ నిబద్ధతను వ్యక్తం చేశారు. కీలక ప్రాధాన్య రంగాలైన వాణిజ్యం మరియు పెట్టుబడులు, ప్రజా సంబంధాలు, వాతావారణ సహకారం, పర్యావరణ అనుకూల ఇంధనం, సైన్స్ అండ్ టెక్నాలజీ, నవకల్పన అలాగే రక్షణ మరియు భద్రత రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై వివరణాత్మకమైన చర్చలు జరిగాయి. ద్వైపాక్షిక సంస్థాగత యంత్రాంగాలు క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహించాల్సిన అవసరాన్ని అలాగే వివిధ రంగాల్లో సంప్రదింపుల ద్వారా ఎంఓయూలు / ఒప్పందాలను వీలైనంత త్వరగా ఖరారు చేయాల్సిన అవశ్యకతను వారు నొక్కిచెప్పారు.

3. రక్షణ ఒప్పందం కుదుర్చుకోవడాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారు, ఇందులో భాగంగా 56 సీ295 విమానాలను ఎయిర్‌బస్ స్పెయిన్ సరఫరా చేస్తుంది, వీటిలో 40 విమానాలు భారత్‌లో తయారు చేయబడతాయి, అలాగే రక్షణ మరియు భద్రత సహకారాన్ని మరింత విస్తృతం చేసుకోవడానికి కూడా వారు అంగీకరించారు. మేకిన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ వంటి భారత రక్షణ తయారీ రంగ ప్రోగ్రామ్‌లో పాలు పంచుకోవడానికి స్పెయిన్ ఆసక్తి చూపడాన్ని భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం, హింసాత్మక అతివాదం మరియు సైబర్ నేరాలకు సంబంధించి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి సన్నిహితంగా కలిసి పనిచేసే విషయంలో తమ నిబద్ధతను వారు పునరుద్ఘాటించారు.

4. వృద్ధి చెందుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలను వారు స్వాగతించారు అలాగే పరస్పరం ఆసక్తి గల కొత్త రంగాల్లోకి వాటిని విస్తరించేందుకు అంగీకరించారు. ద్వైపాక్షిక వాణిజ్యం కోవిడ్ పూర్వపు స్థాయిలకు తిరిగి పుంజుకోవడం పట్ల వారు గుర్తింపుతో కూడిన సంతృప్తిని వ్యక్తం చేశారు అలాగే వాణిజ్యాన్ని మరింత వృద్ధి చేసుకోవడానికి గణనీయమైన అవకాశాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు.

ఐటీ, ఫార్మా మరియు పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో మరిన్ని అవకాశాలు ఉన్నాయని వారు అంగీకరించారు అలాగే గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాలు, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, సముద్ర గర్భ అన్వేషణ వంటి కొత్త ఇంకా పెద్దగా దృష్టి సారించని వర్ధమాన రంగాలు కూడా ఉన్నాయని, వీటిలో ఇరు దేశాలు మరింతగా సహకారం అందించుకోవచ్చని వారు పేర్కొన్నారు.

5. పరస్పర ఆసక్తి గల అనేక ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై కూడా ఇరువురు మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు అలాగే వాతావరణ మార్పు (క్లైమేట్ ఛేంజ్), ప్రపంచ ఆరోగ్యం, సుస్థిర అభివృద్ధి, ఇంకా ఉగ్రవాద నిరోధం వంటి ఉమ్మడి సవాళ్లను పరిష్కరించడంలో పరస్పర అవగాహన మరియు సహకారాన్ని గుర్తించారు.

6. భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఈయూ ఎఫ్‌టీఏ) సంప్రదింపులను ఈ నెలలో తిరిగి ప్రారంభిస్తుండటాన్ని వారు స్వాగతించారు. ఉక్రెయిన్ విషయానికొస్తే, ప్రస్తుతం కొనసాగుతున్న మానవతా సంక్షోభం పట్ల ఇరువురు మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు అలాగే హింసకు తక్షణం స్వస్తి పలకాలని వారు పిలుపునిచ్చారు. ఆఫ్ఘనిస్థాన్ విషయానికొస్తే, ఆఫ్ఘనిస్థాన్‌కు అడ్డంకుల్లేని మానవతా సహాయాన్ని అందించాల్సిన ఆవశ్యకతను ఇరు పక్షాలు హైలైట్ చేశాయి అలాగే ఈ ప్రాంతాన్ని అస్థిర పరిచే విధంగా ఆఫ్ఘన్ భూభాగాన్ని ఉగ్రవాద సంస్థలు ఉపయోగించుకోకుండా చూడాలని కూడా వారు నొక్కిచెప్పారు.

7. ఇండో-పసిఫిక్ ప్రాంతంపై వ్యూహాత్మక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరాన్ని అలాగే ఒకే విధమైన ఆలోచనలు కలిగిన దేశాల మధ్య సహకార చర్యలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను వారు ఉద్ఘాటించారు. ఎల్ఏసీ ప్రాంతంలో అభివృద్ధి భాగస్వామ్యం మరియు ఆర్థిక కార్యకలాపాల విషయంలో సహకారాన్ని అన్వేషించాలని కూడా వారు అంగీకరించారు అలాగే ఈ నేపథ్యంలో ఇబెరో-అమెరికన్ సదస్సు గురించి చర్చించారు. ఐక్యరాజ్యసమితి (యూఎన్) మరియు ఇతర బహుళపక్ష సంస్థల్లో భారత్ మరియు స్పెయిన్ అందించుకుంటున్న సహకారాన్ని ఇరువురు మంత్రులు కొనియాడారు.

**న్యూఢిల్లీ**

**జూన్ 15, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.